RNI NO.TELTEL/2023/90455

TV4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 118 గురువారం ఫిబ్రవరి 20 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# పోలీసులకుదొరికిన పందెం రాయుళ్లు

## -నేరేడు చర్ల మండల్ లో -జల్సాల కోసం కోడిపందాలు... దొరికినంక జేబులు కాళీ -అత్యాశతో వేలకు వేలు ఖర్చు పెడుతు జూదాలు వేస్తున్నారు ... పట్టుబడ్డక మాత్రం అధికారుల జేబులు నింపుతున్నారు..




నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి:గత శీర్షికలో రెచ్చిపోతున్న పేకాట కోడిపందాల రాయుళ్లు ప్రచురించడం మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో జరిగింది... కానీ ఈ నాటికి మాత్రం తగ్గని కోడిపందాల జల్సారాయుళ్లు నేడు నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామ శివారు నందు యదేచ్చగా కోడి పందాలు వేయడం జరిగింది.. ఇట్టి సమాచారాన్ని అందుకున్న నేరేడు చర్ల ఎస్ఐ రవీంద్ర నాయక్ మరియు సిబ్బందికి కోడిపందాల రాయుళ్ళు దొరకడం జరిగింది

## బంకర్ బాధితులకు అండగా



## -బంకర్ బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం -నున్నా నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సైలో బంకర్ బాధితులకు న్యాయం



జరిగే వరకూ సిపిఐ(ఎం )అండగా ఉంటుందని సిపిఐ( ఎం ) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. సోమవారం సిపిఐ(ఎం) జిల్లా నాయకుల బృందం కిష్టారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ, బీసీ కాలనీలో ఇండ్లను పరిశీలించి సైలో బాధితుల దీక్ష శిబిరాన్ని సందర్శించారు. వారితో బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిన్న నాగేశ్వరావు మాట్లాడుతూ బంకర్ నైనా తీయాలని లేకుంటే బాధితుల కుటుంబాలకు పునరావసం కల్పించాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు. బాధితుల తరఫున అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని బాధితుల సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి కొలికి పోగు సర్వేశ్వరరావు, తల్లాడ పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, డివిజన్ కమిటీ సభ్యురాలు పాకాల పాటి ఝాన్సీ, అయినంపూడి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## -శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ -ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎంపికైన పోగుల జానయ్య గౌడ్



మనప్రజాప్రతినిధి//పెన్ పహాడ్ ఫిబ్రవరి 18: మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మంగళవారం ఎంపిక చేయడం జరిగినదని శ్రీ త్రికుంటేశ్వర దేవాలయ నూతన గా ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎంపికైన పోగుల జానయ్య గౌడ్ తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన కోరినారు. శ్రీ త్రికుంటేశ్వర మహాశివరాత్రి ఉత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు పెద్దలకు ఆయన అభినందనలు తెలిపినారు.గౌరవ అధ్యక్షులుకొండ జానకిరాములు గౌడ్ ,సంకరమద్ది శ్రవణ్ కుమార్ రెడ్డి ,సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,సంకరమద్ది సుదీర్ రెడ్డి ,ఏపూరి నగేష్ (సి ఆర్ పి ఎఫ్ రిటైర్డ్ ),ఉపాధ్యక్షులుఒగ్గు దేవయ్య ,మచ్చ బక్కయ్య,సంకరమద్ది జగ్గారెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య ,కార్యదర్శి ఎదుళ్ల రాంరెడ్డి ,రాయి రమేష్(రిటైర్డ్ ఆర్మీ),కందుకూరి నరేష్ ,కోశాధికారి సంకరమద్ది దామోదర్ రెడ్డి ,సహాయ కార్యదర్శులు ,నారాయణ వెంకట్రెడ్డి ,మీసాలఇంద్రయ్య ,అనంతుల శ్రవణ్ గౌడ్, ఉత్సవ కమిటీ లో ఎంపికైనారు.



మనప్రజాప్రతినిధి//సిద్ది పేటజిల్లా:స్థానిక ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేటలోని వృక్ష శాస్త్ర విభాగం ఇంచార్జ్ డాక్టర్ స్వప్న మార్గదర్శనంలో విద్యార్థులు పరిసర గ్రామం పొన్నాల వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి వివిధ రక రకాల మృతికల నమూనాలను సేకరించి ఫ్రాగ్ పద్ధతి ద్వారా సయానో బాక్టీరియా లను ఐసోలేషన్ చేసి వరి పంట పొలాలకు వాడితే పంట దిగుబడి అధికంగా ఉంటుందని కళాశాల విద్యార్థులు జిజ్ఞాస ప్రాజెక్టు ద్వారా నిరూపించారు దీనిలో భాగంగా డాక్టర్ స్వప్న మార్గదర్శనంలో విద్యార్థులు రైతుల వద్దకు వెళ్లి నీలి ఆకుపచ్చ శైవలాలను ఉపయోగించడం వల్ల భూసారం పెరుగుతుందని వరి పంట దిగుబడి అధికంగా ఉంటుందని, నత్రజని అధికంగా ఉత్పత్తి అవుతుంది కాబట్టి రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులుగా వాడచ్చని నిరూపించి వివరించారు. క్షేత్ర పర్యటన వెళ్లిన బృందాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అభినందించారు

## 6వ మహాసభ జయప్రదం చేయాలి




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:-ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభను జయప్రదం చేయాలి సంజయ్ కుమార్ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 6వ మహాసభలను విజయవంతం చెయ్యాలని కోరాడు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజయ్ కుమార్. మంగళవారం కొండపాక మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులను కలిసీ వాళ్ళ సమస్యలను అడిగితెలుసుకున్నారు. కాలేజీ ఆవరణలో ఉన్న బాత్రూంలో నీటి వసతి కలిపిస్తూ, అమ్మాయిలకు సపరేట్ గా బాత్రూం లు ఏర్పాటు చేయాలని, కాలేజి చుట్టూ చెట్లు,రాళ్లు ఉండడంవల్ల పాములు వచ్చే ప్రమాదం ఉందని, కళాశాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ,కళాశాల రాజీవ్ రహదారి కి పక్కన్నే ఉండడం రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి మెయిన్ రోడ్డు పైన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనీ కోరాడు. ప్రభుత్వ కళాశాలలో ఎంసెట్ కోచింగ్ ఫ్రీగా ఇవ్వాలని కళాశాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్ష డిగా అనుక్, ఉపాధ్యక్షులుగా అంజి, కార్యదర్శిగా భవాని సహాయ కార్యదర్శులుగా అనిల్, రాకేష్ సభ్యులుగా రమేష్, దినేష్ ఎన్నుకున్నట్టు తెలిపాడు.

# మూడు జన్మలెత్తిన బీఆరెస్ అధికారంలోకి రాలేదు

-ప్రజలు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరు -స్థానిక ఎన్నికల్లో బీఆరెస్ ఇంటికే పరిమితం -కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షం -మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన కెసీఆర్ -పార్లమెంటు నిండు సభలో మీ బిజెపి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పింది వాస్తవం కాదా-బిజెపి బిఆర్ఎస్ చీకటి స్నేహం బయటపడింది -బిజెపిని గెలిపించేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడంలేదు-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలు అమలు చేసినందుకే బిఆర్ఎస్ నాయకులు తొండి మాటలు మాట్లాడుతున్నారు -కసిఆర్ లాగా ఫామ్ హౌస్ నుండి పాలన సాగలేదు

-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట: కెసిఆర్ బిఆర్ఎస్ నాయకులు తలకిందులుగా తపస్సు చేసిన మూడు జన్మలు ఎత్తిన బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అధికారంలోకి రాదు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పిన మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి చీకటి స్నేహం బయటపడిందని బిజెపిని గెలిపించేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఇంటికి పరిమితం అవుతుందని గ్రామస్తులు ఊర్లోకి వస్తే తగిన బుద్ధి మీకు చెప్పడం ఖాయమని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని స్వయంగా మీ స్నేహమైన పార్టీ బిజెపి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో నిండు సభలో చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలు అమలు చేసినందుకే ప్రజల నుండి వస్తున్న సానుభూతి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు తొండి మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు. కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ నుండి పాలన సాగడం లేదని ప్రజల మధ్యలో నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు



సాగుతున్నది అని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా ప్రజల మనసులు గెలిచేలా ప్రతిపక్ష పార్టీగా మీరు వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం అనిల్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు